
సరస్వతీదేవిగా మహంకాళి అమ్మవారు


సరస్వతీగా రాజరాజేశ్వరీదేవి అమ్మవారు


సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో..



ఎల్లమ్మ హనుమాన్ ఆలయంలో..


కట్టమైసమ్మ అమ్మవారి ఆలయంలో..


అమ్మవారి సేవలో వెల్లాల రామ్మోహన్..

సరస్వతీ నమోస్తుతే..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారితో సహా పలు ఆలయాల్లో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

– సికింద్రాబాద్,సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ బృందం


లాలాపేట పోచమ్మ దేవాలయంలో..


మేడిబావి పోచమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చనలో మహిళలు


బొల్లారం ఆదర్శనగర్‌లో..


పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత సాయన్న


తార్నాక చింతల్‌లో..


దండుమారమ్మ ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం


బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో..


మడ్‌ఫోర్ట్‌లో దుర్గా భవానీ మండపం వద్ద..


అల్లంతోటబావి నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్..


మధురానగర్ బంగారు మైసమ్మ ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం


బీదలబస్తీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో..


బౌద్ధనగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ నాయకులు

ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రిలో ఉచిత ఫుట్ స్క్రీనింగ్ పరీక్షలు


సమావేశంలో పాల్గొన్న డాక్టర్ జ్ఞానేశ్వర్ తదితరులు

అమీర్‌పేట. మధుమేహ బాధితులు ఫుట్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని వాస్క్యులర్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం అమీర్‌పేట ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డయాబెటీస్‌తో బాధపడుతున్న వారికి చిన్న దెబ్బతగిలినా గాయం త్వరగా మానదన్నారు. కాళ్లకు స్పర్శ లేకపోవడం, పుండు మానకపోవడం వల్ల కాలి వేళ్లు, కొన్ని సందర్భాల్లో కాలును సైతం తొలగించాల్సి వస్తుందన్నారు. ఎక్కువ కాలంగా మధుమేహంతో బాధపడే వారు ముందు జాగ్రత్తగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఫుట్ స్క్రీనింగ్‌లో భాగంగా ముందుగా బాధితుల కాళ్లకు గాయాలు, ఆనెలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తారని, చేతులు, కాళ్లకు మధ్య రక్తప్రసారంలో తేడాను తెలుసుకునేందుకు యాంకిల్ బ్రాకియల్ ప్రెషర్ ఇండెక్స్ (ఏబీపీఐ) పరీక్ష చేయనున్నట్లు తెలిపారు.ఈ నెల 22 నుంచి నవంబరు 20 వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఉచిత ఫుట్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలనుకునే వారు 9010100536 నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో వైద్య నిపుణులు ఎస్.సుష్మారాణి,ఉదయ్‌లాల్ పాల్గొన్నారు.

ఫైజాన్ స్కూల్ దారి సమస్యను పరిష్కరిస్తా

కంటోన్మెంట్: కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధిలోని ఫైజాన్ స్కూల్, జామియా మసీదుకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ దారి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. బోయిన్‌పల్లి ముస్లిం బోర్డు నూతన కార్యవర్గం ఆహ్వానం మేరకు బుధవారం ఆయన పెన్షన్‌లైన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా నూతన ముస్లిం బోర్డు అధ్యక్షుడు రెహమాన్ షరీఫ్, ఉపాధ్యక్షుడు అతావుల్లా షరీఫ్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ముస్లిం బోర్డు సభ్యులు ఫైజాన్ స్కూలు, జామియా మసీదు దారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గతంలోని మార్గం గుండా వెళ్లేందుకు మిలిటరీ అధికారులు ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై కంటోన్మెంట్ అధ్యక్షుడు, బ్రిగేడియర్ బాజ్‌పాయ్‌తో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, అష్రాఫ్, సదానంద్, బల్వంత్ రెడ్డి, బాలరాజు యాదవ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం బోర్డు సభ్యులు

ఘనంగా బతుకమ్మ వేడుకలు


జెక్‌కాలనీ ఆకృతి ఎవెన్యూ ఆర్కేడ్ వద్ద ..


గాంధీఆస్పత్రిలో


బీదలబస్తీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి

పరామర్శ


కమలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరామర్శించారు. రామ్మోహన్ మాతృమూర్తి కమలమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం చర్లపల్లిలో జరిగిన ఆమె సంస్మరణ కార్యక్రమానికి తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన అనంతరం బొంతు రామ్మోహన్‌ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

సనత్‌నగర్: జనహిత సేవా ట్రస్ట్, అప్సా స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బేగంపేట ఎన్‌బీటీనగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాల వైద్యులు హాజరై దాదాపు 200 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ద్వారా 120 మంది మహిళలకు హిమోగ్లోబిన్ శాతాన్ని పరీక్షించి, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ మాత్రలను అందజేశారు. కార్యక్రమంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నర్సింహమూర్తి, వెంకటనారాయణ, అప్సా కో–ఆర్డినేటర్ బస్వరాజ్, రాజేశ్వరి, శోభ, బుగ్గయ్య, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాంకు ఘన నివాళి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో బుధవారం కాన్షీరాం వర్ధంతి సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ట్స్ కాలేజీ ఎదుట బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బొరెల్లి సురేష్ ఆధ్వర్యంలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గణేష్, అఖిల్, రాము, శివ, రాజు, ప్రవీణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సింహ వాహన సేవ

చిలకలగూడ: సీతాఫల్‌మండి శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 47వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ రోజైన బుధవారం స్వామివారు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకన్న స్వామి ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం తిరుప్పావడ సేవ, అభిషేకం కార్యక్రమాలు జరుగుతాయని, స్వామివారు గజవాహనంపై భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఈఓ రాజేష్ కుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బాలభాస్కర్, లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, శివశంకరన్, నారాయణన్, సుజయ్‌ప్రకాశ్, షన్ముకరెడ్డిలతోపాటు భక్తులు పాల్గొన్నారు.


సింహ వాహనంపై శ్రీనివాసుడు

పేదలకు అండగా ఉంటా

సనత్‌నగర్: పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి వైద్య సేవల కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయ మంజూరు పత్రాలను(ఎల్ఓసీ) అందజేశారు. అమీర్‌పేటలోని బాపూనగర్‌కు చెందిన నజీర్, బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్‌పాటిగడ్డకు చెందిన యూసుఫ్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎమ్మెల్యే చొరవ తీసుకుని సీఎం సహాయ నిధికి సిఫార్సు చేశారు. ఈ నేపథ్యంలో రూ. లక్ష చొప్పున మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాపునగర్ బస్తీ అధ్యక్షుడు హరిసింగ బీఆర్ఎస్ నేతలు గోపీలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

పుస్తకాల పంపిణీ

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో బుధవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించిన నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. మరికొందరు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.



రైల్వే ప్లాట్‌ఫాంపై గుర్తు తెలియని వ్యక్తి మృతి

అడ్డగుట్ట: అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి...సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫాం నెం. 2లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద బుధవారం సాయంత్రం సుమారు అపస్మారకస్థితిలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని గుర్తించిన రైల్వే పోలీసులు అతడి వ్యక్తి వద్దకు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. అతని వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా అతను వెస్ట్ బెంగాల్ వాసిగా గుర్తించారు. ఫిట్స్ రావడంతో అతను మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు..

సనత్‌నగర్: టమాటా రూ.63, నల్లవంకాయ 40, పొడుగు వంకాయ 28, బెండకాయ 40, పచ్చిమిర్చి 28, బజ్జీమిర్చి 75, క్యాప్సికమ్ 70, పచ్చకాకర 38, పందిరి బీర 45, క్యాబేజీ 21, క్యారెట్ 38, దొండ 38, గుండుబీన్స్ 100, గింజ చిక్కుడు 55, గోకరకాయ 40, కీర 23, దోసకాయ 28, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 45, ఆలుగడ్డ 37, చామగడ్డ 37, మొరంగడ్డ 28, కందగడ్డ 55, సొరకాయ 19, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 5–6, ముల్లంగి 5–6. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బతుకమ్మ సంబురాలు..

సనత్‌నగర్: బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతాయని వారు పేర్కొన్నారు.

అమ్మవార్లకు తలసాని పూజలు


అమ్మవారికి పూజలు చేస్తున్న తలసాని

రాంగోపాల్‌పేట్: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బుధవారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో దేవీ శరన్నవ రాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆవులమందలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారితో పాటు రంగ్రేజీబజార్, కుర్మబస్తీలో మంటపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణగౌడ్, మల్లికార్జున్‌గౌడ్, కోశికే కిరణ్మయి, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ప్రతినిధులు బాలేందర్, సూర్యప్రకాష్, దీపక్ గుప్త, ఆనంద్, వెంకటేష్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిశోర్ కుమార్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన


చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

సనత్‌నగర్: బేగంపేట ప్రకాష్ నగర్, శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీభూలక్ష్మీ అమ్మవారి ఆలయంలో దసరా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. శ్రీదత్త కూచిపూడి నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో నాట్యగురు పావని మతం శిష్యురాళ్లు చేసిన ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కో–ఆర్డినేటర్ సత్యంశ్రీరంగం బహుమతులు ప్రదానం చేశారు. భూలక్ష్మీ ఆలయ ధర్మకర్త విశాల్ సూదం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

ఫుట్‌పాత్‌లపై అక్రమ నిర్మాణాల కూల్చివేత



పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్ డివిజన్ పద్మారావునగర్‌లో బుధవారం జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ఫుట్‌పాత్‌లపై అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు నిర్వహించారు. పద్మారావునగర్ ప్రధాన రహదారిపై పాత గరుండా సూపర్ మార్కెట్ ఎదుట ఏర్పాటు చేసిన దుకాణాన్ని తొలగించారు. ఇటీవల ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

సనత్‌నగర్: ప్రతి బీజేపీ కార్యకర్త సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకుని రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నేత లింగంపల్లి నర్సింగరావు అన్నారు. బుధవారం సనత్‌నగర్ డివిజన్ బూత్‌నెంబర్ 172లో చేపట్టిన ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు నిరుపేదల అభ్యున్నతికి దోహదపడుతున్నాయన్నారు.

ఇంజినీరింగ్ సీట్ల దందాకు అడ్డుకట్ట వేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీలో బీ కేటగిరి సీట్లను అమ్ముకుంటున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీ కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా కాకుండా రూ.8 లక్షల చొప్పున అమ్ముకుంటున్నారని దీంతో మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంజినీరింగ్ సీట్లను అమ్ముకున్న గురునానక్ కాలేజీ ర్యాటిఫికేషన్ నిలిపివేయాలని అధికారులను కోరారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురి పరిస్థితి విషమం

రాంగోపాల్‌పేట్: కోడలు వరకట్న వేధింపుల కేసు పెట్టడంతో మనస్తాపానికిలోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురి పరిస్థితి విషమంగానే ఉంది. ఈ నెల 8న నాగోల్‌కు చెందిన భావనారాయణ అతడి భార్య పద్మావతి, కుమారుడు సుజన్ ప్యాట్నీ సెంటర్‌లోని తాజ్ ట్రి స్టార్‌లో ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సుజన్ భార్య అతడితో పాటు తల్లిదండ్రులపైన సుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. బాధితులను గాంధీ ఆస్పత్రికి తరలించగా బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని శ్రీకర ఆస్పత్రికి తరలించారు. అయితే వారు కోమాలోనే ఉన్నారని, మరో 48 గంటలు గడిస్తేనేగాని పరిస్థితి చెప్పలేమని వైద్యులు పేర్కొన్నారు.